

భారీ గణనాథుల ప్రతిష్ఠాపనలో

# జియాగూడ రికార్డు

వివరాలు 3లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
గురువారం సెప్టెంబర్ 4 2025 www.prajajyothinews.com పేజీలు :10

# ప్రజలందరూ సుఖసంతోషాలతో చల్లంగా ఉండాలి

- ప్రశాంతంగా నిమర్జనం కార్యక్రమం నిర్వహించాలి
- నిమర్జనం జరిగే వరకు అందరూ అప్రమత్తంగా ఉండాలి
- బాలాపూర్ గణేశుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన
- హైదరాబాద్ కమీషనర్ సి వ్ ఆనంద్ హైడ్రా కమీషనర్ రంగనాథ్ మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి
- రంగారెడ్డి డిస్ట్రిక్ట్ కలెక్టర్ నారాయణ రెడ్డి హైదరాబాద్ డిస్ట్రిక్ట్ కలెక్టర్ హరి చందాన



మహేశ్వరం, సెప్టెంబర్ 03,(ప్రజా జ్యోతి)ప్రజలందరూ సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని హైదరాబాద్ కమీషనర్ సి వ్ ఆనంద్,హైడ్రా కమీషనర్ రంగనాథ్, మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి,రంగారెడ్డి డిస్ట్రిక్ట్ కలెక్టర్ నారాయణ రెడ్డి,హైదరాబాద్ డిస్ట్రిక్ట్ కలెక్టర్ హరి చందాన అన్నారు .ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ గణనాథుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాథుడి అశీసులు అందుక న్న హైదరాబాద్ కమీషనర్ సి వ్ ఆనంద్ హైడ్రా కమీషనర్ రంగనాథ్ మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి, రంగారెడ్డి డిస్ట్రిక్ట్ కలెక్టర్ నారాయణ రెడ్డి,హైదరాబాద్ డిస్ట్రిక్ట్ కలెక్టర్ హరి చందాన భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శశిధర్ పూజ అనంతరం బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి ముఖ్య అతిధులను సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలా పూర్ గణేశుడు నిమర్జనం జరిగేంతవరకు అధికారుల పోలీసులు అప్రమత్తంగా ఉండాలని నిరంతరం ఎక్కడ ఎలాంటి సంఘటన జరగకుండా నిరంతరం నిఘా పెడుతూ ప్రజలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా

వివరాలు 6లో..

## యూరియా సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వాలు



పిఏసిఎస్ వద్ద యూరియా కోసం రైతుల పడిగాపులు
పోలీసుల పహారా నడుమ రైతులకు యూరియా సరఫరా
యూరియాకై పోలీసులకు రైతులకు మధ్య తోపులాట
సహనం కోల్పోయి చెప్పుల్ని క్యూలో ఉంచిన రైతులు
అరకొర యూరియా సరఫరాతో రైతుల అసంతృప్తి

వివరాలు5లో..

## ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల ఇబ్బందులు అధికారులకు పట్టదా

- వైద్యులు లేని ఆసుపత్రి ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- నాదర్గుల్ ప్రభుత్వ హెూమియో వైద్యశాల దుస్థితి
- వైద్యులను ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి

వివరాలు7లో..





## యువత ఆధునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలి

**రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు.**

**కొడంగల్ సెప్టెంబర్ 03 ప్రజా జ్యోతి న్యూస్ :** బుధవారం దుద్యాల మండలం హకీంపేట పరిసరాల్లో నూతనంగా నిర్మించే అధునాతన సాంకేతిక కేంద్రానికి మంత్రి కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి , తో కలిసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్ర ప్రభు త్వం యువతకు ఉపాధి కల్పించాలన్న సదుద్దేశంతో ఏటీసీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తం గా 4000 కోట్ల రూపాయలతో ఏటీసీ, ఐటిఐ లను బలోపేతం చేయడానికి

వివరాలు 9లో..

## సమస్య పరిష్కరించకుంటే మహాధర్నా తప్పదు

**- నాగార్జునసాగర్ జాతీయ రహదారి సాగర్ కాంప్లెక్స్ కల్వర్టు వద్ద రాస్తారోకో**

**- జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** బి.యన్.రెడ్డి డివిజన్ లోని సాగర్ కాంప్లెక్స్ నుంచి హరిహరాపురం కాలనీ వరకు అడవి మార్గం నుంచి వెళ్తున్న భూగర్భ డ్రైనేజ్ సమస్యను వెంటనే పరిష్కరించాలని సాగర్ కాంప్లెక్స్ లోని జాతీయ రహదారి నీ రాస్తారోకో మరియు హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి కార్యాలయం వద్ద స్థానిక బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి గారు మరియు ఎల్బీనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే సామ రంగారెడ్డి మరియు కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది

## ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్ చిన్న గౌడ్



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** చంపాపేట్ డివిజన్ లో మాధవ నగర్ కాలనీలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ మరియు సిద్ధి గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో వినాయకుని మండపాలు దర్గా చిన్న గౌడ్ రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ బత్తుల శ్రీనివాస్ రెడ్డి మద్ది చైతన్య రెడ్డి గోపాల్ గౌడ్ పల్లెల శ్రీనివాసరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినారు ఈ యొక్క కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు రాజశేఖర్ రెడ్డి దాసరి సుశాంత్ సంతోష్ రెడ్డి సాయి కుమార్ రెడ్డి వినయ్ ప్రశాంత్ కుమార్ మనోహర్ రంజిత్ నిఖిల్ రావు చందు శరత్ యాదగిరి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించినారు

## నిమజ్జనం కోసం ఏర్పాటుచేసిన బేబీ పాండ్



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సచివాలయ నగర్ లో వినాయక నిమజ్జనం కోసం ఏర్పాటుచేసిన బేబీ పాండ్ ను బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మరియు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఈ ఈ రమేష్ బాబు గారితో కలిసి పరిశీలిం చడం జరిగింది ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ బేబీ పౌండ్ మూడు అడుగుల లోపు ఉన్న విగ్రహాలను నిమజ్జనం చేయుటకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందని ఇట్టి పౌండ్ను ప్రజలందరూ వినియోగించుకో వాలని కోరారు మరియు నిమజ్జనం కోసం వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం డి ఈ దామోదర్ రావు, ఏ ఈ కార్తీక్, జిహెచ్ఎంసి శానిటేషన్ విభాగం అజీమ్ ఉద్దీన్ జవాన్ యాదయ్య, సచివాలయ నగర్ కాలనీ అధ్యక్షులు సాంబశివరావు, ప్రధాన కార్య దర్శి బాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు గోపాల్ రెడ్డి, ఆంజనేయులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ సూర్యనారాయణ, కల్చరల్ సెక్రటరీ హరీష్, ట్రెజరర్ రవికుమార్, స్పోర్ట్స్ సెక్రట రీ శ్రీధర్ కుమార్ మరియు కాలనీ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# రెసిడెన్సీలో ఆగిన ట్రంక్ లైన్ పనులు త్వరగా పూర్తి చేయండి

**- జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి** ప్రతినిధిఖైరతాబాద్ జలమండలి హెచ్ ఎం డబ్ల్యు ఎస్ మరియుసబ్ ప్రధాన కార్యాలయంలో ఎండి కే.అశోక్ కుమార్ రెడ్డి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ , మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కలిసి డివిజన్ లోని వివిధ ప్రాంతాల్లో నూతన మంచినీటి పైప్ లైన్లను ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేసి వారితో పాటు స్వాతీ ఏజెన్సీ కాలనీ అధ్యక్షులు సీమ సోమనాథ్ గారిని ఎండి గారికి కల్పించి ఆగిపోయిన ట్రంక్ లైన్ గురించి ఎండి గారితో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. లి కాంట్రాక్టర్లు బిల్లులు మంజూరైన పనులు మొదలు పెట్టకపోవడం, నిర్లక్ష్యం వహించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని దాదాపు 15 నుండి 20 కాలనీలకు మేలు చేకూర్చే ఈ పనిని అతితొందరగా ఇంకొక కాంట్రాక్టర్ను అలర్ట్ చేసి పనులను మొదలు పెట్టాలని అదేవిధంగా కాలనీలో ట్రంక్ లైన్ పనులు మధ్యలో ఆగిపోవడం వలన వివిధ కాలనీలకు రాకపోకలకు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నా రని అన్నారు. లి డివిజన్ లోని శివారు ప్రాంతాల్లో దినదిన అభివృద్ధి చెందుతున్న కాలనీలలో నూతన మంచినీటి పైప్ లైన్లు వేయాలని అదేవిధంగా ఎస్టిమేషన్ వేసి టెండర్లు ప్రాసెసింగ్ లో ఉన్న వాటిని తొందరగా ప్రకటించి పనులు మొదలు పెట్టాలని కోరడం జరిగిందని అన్నారు.

# యాంత్రిక జీవనానికి అలవాటుపడిన ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతతోనే ప్రశాంతత పొందుతారు

**- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 03 (ప్రజా జ్యోతి) :**వినాయక నవరాత్రుల పురస్కరించుకొని కూకట్ పల్లి, అల్లాపూర్ డివిజన్ లో పలు ఉత్సవ కమిటీలు, సంక్షేమ సంఘాలు వివిధ మండపాల్లో ప్రతిష్టించిన వినాయకుల మండపాలని సందర్శించి స్థానిక వాసులతో కలిసి గణపయ్యకు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ గణేశుని చతుర్దతి ఉత్సవాలు ఐక్యతకు ప్రతీకలని, కులమతాలకు అతీతంగా ఈ ఉత్సవాలల్లో అందరూ పాల్గొనడం. యాంత్రిక జీవనానికి అలవాటుపడిన ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతతోనే ప్రశాంతత పొందుతారని అన్నారు. గణేశుని దీవెనలతో అన్ని విఘ్నులు తొలిగి ప్రజలు సుఖసంతోషాలతో విరాజిల్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, మస్తాన్ రెడ్డి దేవరింటి, వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ యాదవ్, పులిగోళ్ళ శ్రీనివాస్ యాదవ్, కూకట్ పల్లి డివిజన్ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, రాజు చారి, సత్యం, లక్ష్మీనారాయణ, యాదగిరి, అహ్మద్, బొల్లు శ్రీనివాస్, జగన్, పన్నాల రాజశేఖర్ రెడ్డి, కృష్ణ మూర్తి, అసోసియేషన్ సభ్యులు, స్థానిక నాయకులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల సందర్భంగా బైక్ ర్యాలీ

**- జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 03 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి నియోజకవర్గంలోని హౌసింగ్ బోర్డు కాలనీలోని టెంపుల్ బస్టాప్ వద్ద పవన్ కళ్యాణ్ అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలకు జన సైనికులు, అభిమానులు బాణాసం చాలు కాలుస్తూ బైక్ ర్యాలీతొ జనసేన పార్టీ కూకట్ పల్లి ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ను స్వాగతించారు. జన సైనికులు, వీర మహిళలు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రేమ కుమార్ ను శాలువ తో సత్కరించి వారి చేతులతో అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గంలోని



జనసేన నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పాపిరెడ్డి నగర్ లంబోదరుడి మండపాల్లో ప్రత్యేక పూజలు

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 03 (ప్రజా జ్యోతి) :**శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ లోని రోడ్డు నంబర్ 6బి బ్లాక్,14బి బ్లాక్,15, 16 మధ్యన సెంటర్ రోడ్డులో,17బి బ్లాక్,17సి బ్లాక్,18బి బ్లాక్,20 సెంటర్ రోడ్డు, ఆస్బెస్టాస్ కాలనీ వద్ద స్థానికులు ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలలో పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి తో కలిసి శేరిలింగంపల్లి శాసన సభ్యులు, పిఏసి చైర్మన్ అరెకేపూడిగాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు అరెకేపూడి గాంధీని, శ్రీధర్ రెడ్డినీ గణేష్ మండప నిర్వహకులు శాలువాలతో సన్మానించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అరెకేపూడి గాంధీ, శ్రీధర్ రెడ్డి ఆ మహా గణప తి స్వామివారిని ప్రజలు అందరు ఆయురారోగ్యాలతో ఉండేలా చూడాలని కోరుకు న్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, చంద్రకాంతరావు, ఇబ్రహీం, ఎల్లంనాయుడు, చితుమర్తి రాజు, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి,దొడ్ల రాంరెడ్డి,మాయ రాజయ్య,బాలు యాదవ్,నరేష్,రమేష్ యాదవ్ ,చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, సుధాకర్,ఎడ్ల సంపత్ రెడ్డి,ఈరెడ్డి దేవేందర్ రెడ్డి,మాయ బాలనర్సయ్య ,వెంకట్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి,వావిళ్ళ బుగ్గయ్య,డాకురి అక్కిరెడ్డి,చర్ల సత్యనారా యణ రెడ్డి, కిరణ్,మల్లేశ్ యాదవ్,శరత్ రెడ్డి, సాయి,సంతోష్ గుప్త,రాజనర్సింహ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,బి వి కే శ్రీకాంత్, నరేష్,సంతోష్,కూర జగదీశ్వర్,వెంకట్ రెడ్డి, రంగారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,మహిపాల్ రెడ్డి,రవి,దామోదర్ రెడ్డి, కిశోర్,విక్రమ్,జగన్ మోహన్ రెడ్డి,కృష్ణారెడ్డి, శ్రీనివాస్,టి వి పద్మ,లక్ష్మమ్మ యాదవ్,శోభకృష్ణా రెడ్డి, పద్మ,భూలక్ష్మీ,ప్రభావతి నాయకులు, వినాయక మండపం నిర్వాహకులు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రులు పిల్లలను, యువకులను సమైక్యపరిచే ఉత్సవం

### - కెపిహెచ్బి ట్రాఫిక్ సిఐ వి జానయ్య

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 03 (ప్రజా జ్యోతి) :** గణపతి నవరాత్రులు పిల్లలను, యువకులను సమైక్యపరిచే ఉత్సవం అని కెపిహెచ్బి ట్రాఫిక్ సిఐ వి జానయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్ చలపతిరావు అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోగల వాటర్ వర్క్స్ కార్యాలయం ముందు హైదర్ నగర్ టాటా మ్యాజిక్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధునికి బుధవారం పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజ కార్యక్రమానికి కెపిహెచ్బిసిఐ వి జానయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆర్ చలపతిరావు ముఖ్య అతిథులుగా హాజరై విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండప నిర్వాహకులు వారికి ఘనంగా శాలువాలతో సత్కరించారు. అనంతరం వారు ఏర్పాటు చేసిన అన్నదాన సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయుల ముఖ్య పండుగలలో వినాయక చవితి ఒకటని, తల్లి రక్షణకు ప్రాణమిచ్చి, మాతృ వాక్పరిపాలన కొడుకుగా నిలిచి, తల్లిదండ్రులే విశ్వరూపమని తెలియజేసిన ' వినాయకుడు ' పూజనీయుడు. వినాయకుని ఆశీస్సులుంటే ప్రతికార్యం విజయవంతం అవుతుందన్నారు. ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు



ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్నూరు కాపు జనరల్ సెక్రెటరీ ఆకుల బాలకృష్ణ, హైదర్ నగర్ టాటా మ్యాజిక్ యూనియన్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, నర్సింగ్, సోమయ్య, యాకయ్య, మహిపాల్, ప్రశాంత్ రెడ్డి, వెంకటేష్, పుల్లయ్య, జానయ్య, నరేష్, జేగ్గ రాజు తదితరులు పాల్గొన్నారు.

# భారీ గణనాథుల ప్రతిష్ఠాపనలో జియాగూడ రికార్డు

**-భక్త వాసుదేవుడి రూపంలో శ్రీగణేష్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ప్రతిష్ఠించిన భారీ వినాయకుడు**
**-జైభవాని ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన నిలువెత్తు వినాయకుడు**
**-శ్రీరామ్ వ్యాయామశాల వారు ప్రతిష్ఠించిన ధమరుకంపై శివతాండవం రూపంలో విఘ్నేశ్వరుడు**





**హైదరాబాద్, సెప్టెంబర్ 03 (ప్రజా జ్యోతి) :** వినాయక ఉత్సవాల్లో ఈసారి భారీ గణనాథులకు జియాగూడ ప్రాంతం వేదికగా నిలిచింది. దాదాపు 15కు పైగానే ఈ ప్రాంతం పరిసరాల్లో భారీ గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఉత్సవ నిర్వాహకులు కొందరు గత నెల రోజుల ముందునుంచే కలకత్తా, బీహార్, తమిళనాడు, మహారాష్ట్రల నుంచి కళాకారులను రప్పించి లక్షలాది రూపాయలు వెచ్చించి మరీ ఉత్సవ వేదిక వద్దనే భారీ గణపతుల విగ్రహాలను తాము కోరిన విధంగా ఆకర్షణీయంగా తయారు చేయించుకుని ప్రతిష్ఠించారు. మరికొందరు ధూల్ పేట్ నుంచి విగ్రహాలను తీసుకురాగా, ఇంకొందరు జల్ పల్లి నుంచి అతిభారీ వినాయక విగ్రహాలను భారీ ఊరేగింపుల మధ్య క్రేన్ల సహాయంతో తీసుకువచ్చి మండపాల్లో, ప్రతిష్ఠించి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ప్రాంతంలో 20 ఫీట్లకు పైగానే ఎత్తైన విఘ్నేశ్వరుడి విగ్రహాలను చూసి తరించేందుకు భక్తులు క్యూకడుతున్నారు. ఒక్కో విగ్రహం ఒక్కో రూపంలో దర్శనమిస్తూ భక్తులకు ఆహ్లాదంతో కూడిన ఆనందాన్ని పంచుతున్నాయి. జియాగూడ సంజయ్ నగర్ హనుమాన్ దేవాలయం వద్ద శ్రీగణేష్ ఫ్రెండ్స్ అసోసియేషన్ వారు సంజయనగర్ కా రాజా పేరుతో విఠలేశ్వరుడి భక్తుడు భక్త వాసుదేవుడి రూపంలో 24 ఫీట్ల ఎత్తైన భారీ వినాయకుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించడం విశేషం భక్త వాసుదేవుడి తరహా వినాయక విగ్రహాలను అధికంగా ముంబాయి, మహారాష్ట్రలో ఏర్పాటు చేస్తారని, అదే స్ఫూర్తితో తెలంగాణాలో ఏర్పాటుచేసిన భక్తవాసుదేవుడి విగ్రహాన్ని వినాయకుడి రూపంలో ప్రతిష్ఠించడం ఇదే తొలిసారి అని ఉత్సవ నిర్వాహకులు పేర్కొన్నారు. జియాగూడ సంజయ్ నగర్ వీధిలో జైభవాని ఉత్సవ సమితి వారు ప్రతిష్ఠించిన 23 ఫీట్ల ఎత్తైన వినాయకుడి విగ్రహం కూడా ఉత్సవాల్లో మరో ఆకర్షణగా నిలుస్తోంది. ఇలా భారీ వినాయకుడి విగ్రహాలు ఈ పరిసరాల్లో ఇంకా అనేకం కొలువుదీరాయి. వీటితో పాటు వందలాది వినాయక మండపాలు వెలియడంతో జియాగూడ పురానాపూల్, కార్వాన్, సబ్జమండి పరిసర ప్రాంతాలన్నీ ఆధ్యాత్మిక వాతావరణంలో దర్శనమిస్తున్నాయి. శ్రీరామ వ్యాయామశాల వారు జియాగూడ ఇందిరానగర్ ధమరుకంపై శివతాండవం రూపంలో ప్రతిష్ఠించిన భారీ విఘ్నేశ్వరుడు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాడు.



## వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వినాయకుడు నిమజ్జన సంబరాలు

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 03 (ప్రజా జ్యోతి) :** గణేష్ నవరాత్రుల్లో భాగంగా మారుతి వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జన సంబరాలు బుధవారం జరిగాయి. వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు చిన్న హనుమంతరావు ముందుగా అన్నదాన కార్యక్ర'మాన్ని ప్రారంభించి, అనంతరం వీరి ఆధ్వర్యంలో గణేశుని ఉత్సవాలు అంగరంగ వైభవంగా అట్టహాసంగా అన్నదాన కార్యక్రమం అలాగే వినాయకుడు నిమజ్జనం సంబరాలు ఘనంగా కొనసాగాయి. ప్రజలు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గణేశుడు ఆశీస్సులు అందరికీ ఉండాలని మనస్ఫూర్తిగా కమిటీ సభ్యులు, వాళ్ళ మనోభావాలను తెలియజేశారు. జై బోలో గణేష్ మహరాజ్ కి అంటూ నినాదాలు సంబరాలతో కార్యక్రమాన్ని హెూరెత్తించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంక్షేమ సంఘం సభ్యులు ఏం సిద్దయ్య, కుంచపు నాగేష్, మంజెల యాదగిరి, చిన్న ముద్దాంగుల యాదగిరి, కుంచపు భూషయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఫతేనగర్ పరిధిలోని గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



**బాలానగర్, సెప్టెంబర్ 03 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని వినాయక నవరాత్రుల్లో భాగంగా ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శోభన కాలనీ, ప్రభాకర్ రెడ్డి నగర్, జింకలవాడ, సమతా నగర్, హెచ్ పీ రోడ్డు, నాగార్జున కాలనీ, ఆల్విన్ సొసైటీలలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపాన్ని బుధవారం స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## తల్లిదండ్రులే విశ్వమని తెలిపింది వినాయకుడు

### - బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



**బాలానగర్, సెప్టెంబర్ 03 (ప్రజా జ్యోతి) :** తల్లిదండ్రులు ఎక్కడ ఉంటే అక్కడే విశ్వమని నిరూపించింది వినాయకుడని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని పలు వినాయక మండపాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు.

## అల్లాపూర్ లోని గణనాధున్ని సందర్శించిన ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 03 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ లో మస్తాన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధుని బుధవారం ఎమ్మెల్సీ, తెలంగాణ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. వారితోపాటు గణేష్ కమిటీ సభ్యులు. కాంగ్రెస్ పార్టీ కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్, కూకట్ పల్లి ఏఎంసి డైరెక్టర్ ఫణి, కొమ్ము బాబు, రామక్రిష్ణ రెడ్డి, శ్రీధర్ చారి, గిరి నాయుడు, దాసర్ల గణేష్, మహిళా నాయకురాళ్ళు రేష్మ, దార్ల వనజ, వాణీ, ప్రణతి, యమునా, దివ్య, భాగ్య, సరోజ, తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో ఆసియాలో అతిపెద్ద యునిస్పేస్ మెగా స్టోర్ ప్రారంభం




**హైదరాబాద్, సెప్టెంబర్ 03 (ప్రజా జ్యోతి) :** దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నిర్మాణ సామగ్రి తయారీ సంస్థలలో ఒకటైన అపర్ణ ఎంటర్ప్రైజెస్ లిమిటెడ్(ఏఈఎల్) గృహ రూపకల్పన, భవన నిర్మాణ పరిష్కారాల కోసం ఆసియాలోనే అతిపెద్ద అనుభవపూర్వక గమ్యస్థానంగా మియాపూర్‌లో యునిస్పేస్ మెగా స్టోర్‌ను ప్రారంభించినట్లు అపర్ణ ఎంటర్ప్రైజెస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అశ్విన్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అపర్ణ ఎంటర్ప్రైజెస్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అపర్ణ రెడ్డితో కలసి ఆయన మాట్లాడుతూ జాతీయ ఆత్మనిర్భ ర్ భారత్, మేక్ ఇన్ ఇండియా కార్యక్రమాలకు అనుగుణంగా తీర్చిదిద్దబడిన ఈ కొత్త ప్రతిష్టాత్మక స్టోర్, ప్రపంచ స్థాయి సాంకేతికతలు, స్థానిక నైపుణ్యం మద్దతుతో భారతీయ ఉత్పత్తుల బలంపై ఏఈఎల్ నమ్మకాన్ని నొక్కి చెబుతుందన్నారు.

## గణేష్ మండపాలలో బోర్డు మాజీ ఉపాధ్యక్షులు ప్రతాప్ పూజలు





**సికింద్రాబాద్ సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి)** కంటోన్మెంట్ బోర్డు 3వ వార్డు బేరర్స్ లైన్ యూత్ అసోసియేషన్ సిక్ విలేజ్ ఆధ్వర్యంలో నెలకొల్పిన విఘ్నేశ్వర మండపంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్యఅతిధిగా హాజరై ప్రత్యేక పూజలు చేసారు.ఈ సందర్బంగా నిర్వాహకులు ఆయనను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మా నించారు.ఈ సందర్బంగా జంపన ప్రతాప్ మాట్లాడుతు గత 87సంవత్సరాల ుగా యువజన సంఘం ఆధ్యాత్మిక వాతావరణంలో,భక్తిశ్రద్దలతో వినాయక నవరాత్రు లు నిర్వహించడం అభినందనియమని అన్నారు.అదేవిదంగా 6వ వార్డు సీతారాం పురం శ్రీనివాస్ నగర్ కాలనీ గణేష్ మండపంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అల్పాహార విందు ప్రారంభించారు.అనంతరం బాపూజీ నగర్ లో దుర్గయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో పూజలు చేసి,అన్న ఓదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.రాణా ప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో హ్యూమన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, వ్యాపార వేత్త ప్రకాష్ భాటియా ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్బంగా మండప నిర్వహకులు తీర్థ ప్రసాదాలు అందజేసి,శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మహేందర్,యశ్వంత్,కుశాల్,గిరి ,రాకేష్,ప్రవీణ్, అనిల్,సాయి,శ్రీనివాస్ రెడ్డి,అరుణ్ యాదవ్,శంకరయ్య,రమేష్,వెంక టేష్,సాయి మాధవి, గోమతి,సింధు,కరణ్సింగ్,శ్రీకాంత్, నరేందర్,రమేష్,రామారావు,చిన్న తదితరులు పాల్గొన్నారు.

## కైలాష్ హిల్స్ యూత్ వినాయక మండపంలో ఘనంగా అన్నప్రసాదం మహెూత్సవం"

**- భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ప్రత్యేక పూజలు**
**- విఘ్నేశ్వరుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్ష**
**- కార్పొరేటర్, జర్నలిస్టులు, కాలనీ వాసుల సందడి**



**కుత్బుల్లాపూర్,సెప్టెంబర్ 03(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం డివిజన్ పరిధిలోని కైలాష్ హిల్స్ లో కొలువైన కైలాష్ హిల్స్ యూత్ వినాయక మండపం వద్ద బుధవారం ఘనంగా అన్నప్రసాదం పంపిణీ మహెూత్సవం కార్యక్రమం జరిగింది.ఈ సందర్బంగా భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. యువతకు వినాయక నిమజ్జనాలను కూడా అదే భక్తి, శ్రద్ధలతో జరుపుకోవాలని పిలుపుని చ్చారు.కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, సంపత్ కుమార్ రెడ్డి, యాదయ్య, సత్యనారాయణ , సురేష్ , సాయి తేజ, రంజెత్ రెడ్డి , శ్రీకాంత్ రెడ్డి , ప్రవీణ్ రెడ్డి , శివ కుమార్ , వేణు, సందేశ్ ప్రెసిడెంట్ , కార్తీక్ తేజ్, శృందన్, అభి, చరణ్, నవీన్, సాయి, చిన్న సాయి ,జర్నలిస్టులు వాసాల బాలరాజు ,సుగ్రీవుడు ముదిరాజ్, శ్రీశైలం , నామ మోహన్ ,జెల్ల శివ,శివ,యర్రం పెంటయ్య గుప్తా,సాయిరాజ్ కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేశారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే రత్నం జన్మదిన వేడుకలు

**- 66 కేజీల కేకుతో వేడుకలు నిర్వహించిన ఎల్గని వెంకటేష్ గౌడ్**
**- ఎమ్మెల్యే రత్నం సమక్షంలో యెన్కెపల్లి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డే గోపాల్ బిజెపి పార్టీలోకి చేరిక**



**మొయినాబాద్: సెప్టెంబర్ 03 (ప్రజా జ్యోతి )**నిత్యం ప్రజా సేవలో ఉండే చేవెళ్ల మాజీ శాసనసభ్యుడు రత్నం అందరివాడని ఆయనకు అందరి సహాయ సహకారాలు అందించాలని చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ రత్నం నిత్యం ప్రజల సమస్యలపై పోరాటం చేస్తున్నాడని గుర్తు చేశారు. ఆయన చేవెళ్ల ప్రాంతానికి ఎంతో సేవలు చేశారని మళ్లీ ఆయన సేవ చేసే భాగ్యం చేవెళ్ల ప్రజలు కల్పించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రత్నం మాట్లాడుతూ ప్రజా సేవకే తన జీవితం అంకితం చేస్తానని ప్రజల సమ స్యల పరిష్కారానికై నిత్యం కృషి చేస్తానని.. నియోజకవర్గ ప్రజల ఆధారాభివ ానాలు ఎల్లప్పుడూ తనపై ఉండాలని చేవెళ్ల బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే కే.ఎస్ రత్నం పేర్కొన్నారు. తన జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మంగళవారం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంతకుముందు మండల కేంద్రంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించా రు. అనంతరం శివాలయం నుంచి తన కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి సభను పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలతో జన్మదిన వేడుకలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా బీజేపీ ఓబీసీ జిల్లా కన్వీనర్ ఎల్గని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 66 కేజీల భారీ కేకును ఆయన కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు రాజా భూపాల్ గౌడ్ పాల్గొని రత్నం కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్న వ్యక్తిని రాబోయే కాలంలో అందరూ ఆదరించాలని ఆకాంక్షించారు. బీజేపీ ప్రజల పక్షాన పోరాటం చేస్తూనే ఉంటుందని... తెలంగాణలో రాబోయేది బీజేపీ అని చెప్పారు. ఈ సందర్భంగా రత్నం మాట్లాడుతూ చేవెళ్ల ప్రాంత ప్రజలకు రుణపడి ఉంటాన ని.. ప్రజల సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని చెప్పారు. ప్రజల ఆధార అభిమానాలు ఎల్లప్పుడూ తనపై ఉండాలని ఆకాంక్షించారు. తన జీవితాంతం ప్రజల పక్షాన ఉంటానని తన జీవితం ప్రజల శ్రేయస్సు కోసమే పనిచేస్తానని చెప్పారు. తన జన్మదినం సందర్భంగా వచ్చిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రాణం ఉన్నంతవరకు పార్టీలోనే ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు పోరాటం చేస్తూనే ఉంటానని మరోసారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు అంజన్ కుమార్ గౌడ్, కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు దారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మండల బీజేపీ నాయకులు గరుగు రాజు, రత్నం అలియాస్ రామచందర్, చేవెళ్ల నియోజకవర్గం సంబంధించిన వివిధ మండలాల బీజేపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు పార్టీలకు అతీతంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు,



# హైటెక్స్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 03 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హైటెక్స్ లో సరస్వతి ఆవధాన పీఠం ఆవరణలో శేరిలింగంపల్లి మండల్ రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సిల్వర్ జూబ్లీ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి మహా అద్భుతమైనదని ఎంతో అదృష్టం ఉంటేనే ఆ వృత్తి పొందడం సాద్యమని ఉపాధ్యాయ వృత్తిలోని వారందర ా భగవత్ స్వరూపులని విద్య లేనివాడు వింత పశువు అని పెద్దలు చెప్పినట్లుగా ఆ విద్యను బోధించి జ్ఞానవంతులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తూ వారందరికీ వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ,ఈ సిల్వర్ జూబ్లీ వేడుకలకు ఆహ్వానించడం అదృష్టంగా భావిస్తూ ఈ అవకాశాన్ని కల్పించిన ప్రతిఒక్కరికి పేరుపేరునా మనస్ఫూర్తిగా నమస్కారాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మశ్రీ నాగఫణి శర్మ గారు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్ గారు, స్టేట్ కమిషన్ ప్రొటెక్షన్ అఫ్ చైల్డ్ రైట్స్ సీత దయాకర్ రెడ్డి,డీసీపి ఉమెన్ %డ% చైల్డ్ సేఫ్టీ వింగ్ సృజన కర్ణం,హైదరాబాద్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ విజయలక్ష్మి,డిఈఓ రంగారెడ్డి జిల్లా సుశీంద్ర రావు,ఎంఈఓ వెంకటయ్య,హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్,బిజ్జం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, టీఆర్ఎస్ఎంఏ స్టేట్ ప్రెసిడెంట్ ఎస్ఎ న్ రెడ్డి, టీఆర్ఎస్ఎంఏ జనరల్ సెక్రటరీ అనిల్ కుమార్, టీఆర్ఎస్ఎంఏ స్టేట్ ట్రెజరర్ శ్రీకాంత్ రెడ్డి, శేరిలింగంపల్లి మండల్ రికగ్నైజడ్ ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ ఆర్ పవన్ కుమార్,జనరల్ సెక్రెటరీ త్రిమూర్తులు, ట్రెజరర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సామూహిక గణేష్ మండపాల్లో పూజాకార్యక్రమాల్లో పాల్గొన్న జిల్లా గణేష్ నేత

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 3(ప్రజా జ్యోతి)**శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలో గలా సాయి నగర్ చిత్రపతి శివాజీ నగర్ శివమ్మ బస్తి పీజేఆర్ నగర్ మహావీర్ నగర్ పాపమ్మ బస్తి దత్తాత్రేయ కాలనీ ఆల్విన్ కాలనీల్లో నెలకొల్పిన వినాయక మండఫాలను సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గణేష్ నేత తదనంతరం అణా ప్రసాద కార్యక్రమాల ను ప్రారంభించడం జరిగింది.ఈ సందర్బంగా జిల్లా గణేష్ నేత మాట్లాడుతూ ప్రతి బస్తీల్లో కలోనిలో అడుగడునా విఘ్నవినాయకుణ్ణి నెలకొల్పి ఘనంగా పూజ కార్యక్ర మాలు చేయడం అన్ని కాలనీల్లో ఐక్యమత్యంగా భక్తిభావాని వెదజల్లే వాతావర్ణాన్ని ఏర్పచడం శుభపరిణామం అధిదేవుని కృఫా మన అందయిపైన వుండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అంజేయులు రాజు లక్ష్మినారాయణ హరీష్ వేరేశ్ ముజీబ్ వాసు సంగమేశ్వర్ సాయి వెంకటకృష్ణ లాలన్ రెహమాన్ నరసింహ శివ సత్య గిరి మహేష్ చిన్న తదితర కాలనీవసూలు పాల్గొనడం జరినది.



# యూరియా సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వాలు

**పిఎసిఎస్ వద్ద యూరియా కోసం రైతుల పడిగాపులు**
**పోలీసుల పహారా నడుమ రైతులకు యూరియా సరఫరా**
**యూరియాకై పోలీసులకు రైతులకు మధ్య తోపులాట**
**సహనం కోల్పోయి చెప్పుల్ని క్యూలో ఉంచిన రైతులు**
**టోకెన్ల ద్వారా 450 మంది రైతులకు యూరియా**
**మరో దఫా ముందస్తుగా 300 మంది రైతులకు టోకెన్లు**
**అరకొర యూరియా సరఫరాతో రైతుల అసంతృప్తి**



**యాచారం, సెప్టెంబర్ 03 (ప్రజాజ్యోతి):** ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే రైతులు సాగు చేస్తున్న పంటల విస్తీర్ణాన్ని అంచనా వేసి యూరియాను సరఫరా చేస్తామని చెప్పినా ఇందుకు అనుగుణంగా అన్నదాతలకు యూరియాను సరఫరా చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నాయని రైతులు విమర్శించారు. బుధవారం మండల కేంద్రంలోని పిఎసిఎస్ వద్ద పోలీసుల పహారా నడుమ రైతులకు యూరియా సరఫరా చేపట్టారు. యూరియా సరఫరాకై పోలీసులకు రైతులకు మధ్య తోపులాట జరిగింది. యూరియా లారీ లోడ్ రాగా పిఎసిఎస్ వద్ద ఉదయం 9 గంటల నుంచే యూరియా కోసం పడిగాపులు పడ్డారు. అధికారులు 450 మంది రైతులకు టోకెన్లు ఇవ్వగా.. ఒక్కో రైతుకు 40 కేజీల చొప్పున ఒక్కో బస్తాను పంపిణీ చేశారు. దాదాపు 5 గంటల పాటు లైన్లో నిలబడే ఓపిక లేకపోవడంతో రైతులంతా తమ చెప్పుల్ని క్యూలో ఉంచారు. ఒక లోడు లారీ మాత్రమే యూరియా రావడంతో రైతులు ఆందోళన చెందారు. యూరియా కొరత తీవ్ర రూపం దాలుస్తుంటే వేల సంఖ్యలో రైతులు ఉండగా లారీ లోడు ఏమాత్రం సరిపడుతుందని రైతులు ప్రశ్నించారు. ఓ వైపు వేల మంది రైతులు ఉండగా కేవలం 450 మంది రైతులకు యూరియా సరఫరా చేస్తే మిగతా రైతుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. అరకొరగా రైతులకి యూరియా సరఫరా చేసి ప్రభుత్వాలు, అధికారులు చేతుల దులుపుకునేలా ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. ఆరకొరగా యూరియా సరఫరా పంపిణీ చేయడంతో రైతులంతా తీవ్ర ఆందోళనకు లోనయ్యారు. వేల మంది రైతులు ఉండగా చాలీచాలని యూరియా ఎలా సరిపడుతుందని రైతులు అధికారులపై ఆగ్రహించారు. ప్రైవేటు వ్యాపారులు, దళారుల వద్ద యూరియా నిల్వలు ఉన్నప్పటికీ కృత్రిమ కొరతను సృష్టించి రైతుల్ని ఈ విధంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మరో దఫా యూరియా లోడ్ రావడంతో యూరియా సరఫరా కోసం ముందస్తుగా 300 మంది రైతులకు అధికారులు టోకెన్లు పంపిణీ చేశారు.

# గణనాధుని ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి

**చేవెళ్ల సెప్టెంబర్ 03(ప్రజా జ్యోతి):**వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చేవెళ్లలోని డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి జనరల్ హాస్పిటల్ లో గణనాధుని ఆస్పత్రి చైర్మన్ ఎమ్మెల్సీ ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి దర్శించుకుని విద్యార్థులతో కలిసి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... సరస్వతి పుత్రుడు విగ్నేశ్వరుని కృప స్పూర్తితో వృత్తి నైపుణ్యాన్ని సాధించాలని విద్యార్థులకు సూచించారు. విగ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన విగ్నేశ్వరుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల డీన్ సత్యనారాయణ, సూపరిడెంటెడ్ రామకృష్ణారెడ్డి వైద్యాధికారులు సాయి తేజ, హనుమంతరావు,



నిఖిల్ గౌరీ, శ్రీకాంత్ స్థానిక నాయకులు మాణిక్య రెడ్డి, విద్యార్థులు అబ్బార్, రాకేష్, అరుణ్, వందిత తదితరులు పాల్గొన్నారు.

# దూరవిద్య ద్వారా డిగ్రీ లో చేరేందుకు అవకాశం కల్పించింది డా.బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ

**హయత్ నగర్ కేంద్రంలో 1000 అడ్మిషన్లు పూర్తి చేస్తే వైస్ ఛాన్స్ లర్ ను తీసుకువస్తా డా.బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ ప్రొ:బానోతు ధర్మ**



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 03 (ప్రజా జ్యోతి)** భారతదేశంలోనే దూరవిద్య ద్వారా డిగ్రీలో చేరేందుకు మొట్టమొదటిసారిగా అవకాశం కల్పించింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తమ ఉపాధ్యాయుడిగా 2021 సంవత్సరంలో అవార్డు పొందిన ప్రొఫెసర్ బానోతు ధర్మ అన్నారు. బుధవారం హయత్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సురేష్ బాబు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ప్రవేశాలపై కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ బానోతు ధర్మ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సులర్ ఘంటా చక్రపాణి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అడ్మిషన్ల ప్రక్రియను ప్రారంభించడం జరిగిందన్నారు. రీసెర్చ్ ఫండ్స్ గాని ఇతర ఫ్రెండ్స్ కానీ తీసుకురావడంలో గతంలో ఎవరు చేయలేని అభివృద్ధి కార్యక్రమాలను వైస్ ఛాన్సర్ గంట చక్రపాణి చేస్తున్నారన్నారు. యూనివర్సిటీలో సీఎం రేవంత్ రెడ్డి తో సమావేశం ఏర్పాటు చేయడం 45 సంవత్సరాల చరిత్రలో ఎన్నడూ జరగలేదని కేవలం గంటా చక్రపాణి గారితో మాత్రమే సాధ్యమైందన్నారు. అతి తక్కువ ఫీజుతో విద్యను అందించడంలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ముందుగా ఉంటుందని, ఎక్కడా లేని కోర్సులు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ఉంటాయన్నారు. తెలంగాణలోని 10 జిల్లాలలో జర్నలిజం కోర్సు తాము అందిస్తున్నామని అన్నారు. పలు కోర్సులతో పాటుగా బీఎస్సీ కంప్యూటర్ కోర్సు నూతనంగా ప్రవేశ పెట్టబోతున్నామని చెప్పేందుకు గర్వపడుతున్నామన్నారు. టెక్నాలజీని భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నూతన కోర్సులను ప్రవేశపెడుతున్నామన్నారు. 43 సంవత్సరాల అభివృద్ధి ఒక ఎత్తు అయితే గంటా చక్రపాణి బాధ్యతలు చేపట్టిన 8 నెలల కాలంలో చోటు చేసుకున్న అభివృద్ధి రెట్టింపు అన్నారు. అంబేద్కర్ యూనివర్సిటీలో ప్రెస్ మిత్రులు ముందు వరుసలో ఉంటారన్నారు. సొంత పనులు చేసుకుంటూనే మరోవైపు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా డిగ్రీ పూర్తి చేసే వెసులుబాటు ఉంటుందన్నారు. అంబేద్కర్ యూనివర్సిటీ చేసే ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీలకు త్వరలో స్కాలర్ షిప్ లు వస్తాయన్నారు. జాబ్ చేస్తూ చదువుకోండి అనే నినాదంతో రాశి అనే సంస్థతో ఒప్పందం కుదుర్చుకొని వందలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు అన్నారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా విద్యను అభ్యసించిన వారు ఐఏఎస్ ఐపీఎస్ లుగా రాణిస్తున్నారు అన్నారు. అన్ని దానాలలో కెల్లా విద్యా దానం గొప్పదని అన్నారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అడ్మిషన్లకు చివరి తేదీ సెప్టెంబర్ 12 అని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ ఎస్ నరసయ్య, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## నేడు తాడ్ బంద్ దేవాలయ హుండీ లెక్కింపు...

**సికింద్రాబాద్ సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి)**సికింద్రాబాద్ లోని ప్రసిద్ధి చెందిన తాడ్ బంద్ ఆంజనేయస్వామి దేవాలయ హుండీ ఆదాయం లెక్కించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి నరేందర్ బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం10గంటలకు సిసి కెమెరాలు,పోలీసుల నిగాలో దేవాదాయ అధికారులు సిబ్బంది భక్తుల సమక్షంలో హుండీ లెక్కింపు నిర్వహించనున్నట్లు అయన తెలిపారు.ఆలయానికి విరాళాలు అందించాలన్న భక్తులు కార్యాలయంలో సంప్రదించి రసీదులు పొందాలని,మద్యవర్తులను నమ్మి మోస పోవద్దని ఆయన కోరారు

## భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాదం



గణపతి నవరాత్రుల సంధర్బంగా ఖైరతాబాద్ భగత్‌సింగ్ యూత్ అసోసిసయేషన్ ఆధ్వర్యంలో బుధవారం మహా అన్నప్రసాదం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ముఖ్య అతిధిగా హజరయ్యారు. భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు అర్జున్ ఆధ్వర్యంలో జరిగిన మహా అన్నప్రసాదంలో 2000మందికి భక్తులు పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం గణపతి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని, చివరిరోజు శనివారం గణపతి లడ్డు వేలం వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు నాగేంద్ర, గంగుభాయ్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్కు కబ్జాపై హైడ్రాకు ఫిర్యాదు చేసిన మిద్దెల మల్లారెడ్డి

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 03 (ప్రజాజ్యోతి):** హఫీస్ పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీలో గల మంజీరా రోడ్ కు అనుకోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సమీపంలో దాదాపు 200 గజముల పార్క్ (దాదాపు 4 కోట్ల స్థలం ఇప్పటి మార్కెట్ రేట్ ప్రకారం )నంబర్ 11 కబ్జా అయిందని కాంగ్రెస్ పార్టీ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తలపెట్టిన మొదటి ప్రజావాణి నుండి జిహెచ్ఎంసి సర్కిల్ 21 లో దాదాపు పదిసార్లు ఫిర్యాదు చేస్తూనే



ఉన్నాను కానీ ఇంతవరకు జిహెచ్ఎంసి పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు పరిశీలించ లేకపోవడం విడ్డూరం అయితే మంగళవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి ఫిర్యాదు చేయడం జరిగింది.వారు సానుకూలంగా స్పందించి రాజశేఖర్ అనే సిఐ కి ఇట్టి విషయాన్ని అప్పజెప్పడం జరిగింది.వారు రేపు వచ్చి పరిశీలించి చర్య తీసుకుంటాను అని నాకు తెలియపరిచినారు వారికి కృతజ్ఞతలు ప్రజలకు ఉపయోగపడే పార్కు స్థలాలను కబ్జా చేయడం ఎంతవరకు కరెక్ట్ అని బి ఆర్ ఎస్ పార్టీ శేర్లింగంపల్లి నియోజకవర్గం ఉపాధ్యక్షులు మిద్దెల మల్లారెడ్డి డిమాండ్ చేస్తున్నాడు ప్రభుత్వ స్థలాలు ఉంటే ప్రజలకు ఎన్నో ఉపయోగాలు ఉంటాయి అందులో పార్కులు కబ్జా చేస్తుంటే రాబోయే తరాలకు ఇబ్బంది కలిగే అవకాశం ఎంతైనా ఉంది పార్కులను అభివృద్ధి చేసి ప్రజలకు అంకితం చేయగలరని కోరుతున్నాను.

## గణపతి నవరాత్రులు పురస్కరించుకొని ఎమ్మెల్యే పూజలు.



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి)** గణపతి నవరాత్రులను పురస్కరించుకుని నియోజకవర్గంలోని బోయిన్ పల్లి మల్లారెడ్డి గార్డెన్స్,బోయిన్ పల్లి మార్కెట్,5వ వార్డు రవి కాలనీ,వాల్మీకి నగర్,గాంధీ నగర్ లలోని గణనాధుని మండపాలను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ సందర్శించి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.అనంతరం అన్నప్రసాద కార్యక్రమాలను ప్రారంభించి,ప్రజలందరు ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు.నిమజ్జన ఉత్సవాలను ప్రశాంత వాతావరణం లో రుపుకోవాలని,అపోహలకు,ఆందోళనలకు గురికావొద్దని భక్తులకు సూచించారు.ఆయన వెంట బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్,పలువురు కాంగ్రెస్ నాయకులు,స్థానిక కాలనీల మండపాల నిర్వాహకులు ఉన్నారు.

## మలక్‌పేట కేర్ హాస్పిటల్స్‌లో ప్రతి గురు, శుక్రవారాల్లో ఉచిత కన్సల్టేషన్

**-ప్రైవేట్ వైద్యులు సమాజానికి సేవ చేయాలని సీఎం పిలుపు నుండి ప్రేరణ**

**-మలక్‌పేట కేర్ హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ ఎడ్లా**



**హైదరాబాద్, సెప్టెంబర్ 03 (ప్రజా జ్యోతి) :** ముందస్తు రోగ నిర్ధారణ, ఆరోగ్య సమస్యల నివారణ, అందరికీ చేరువైన వైద్య సేవల కోసం కేర్ హాస్పిటల్స్ మలక్‌పేట్ ఒక కొత్త అడుగు వేసింది. ప్రైవేట్ వైద్యులు సమాజానికి సేవ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నుండి ప్రేరణ పొంది ప్రతి గురువారం ఉచిత ఆర్థోపెడిక్ నిపుణుల కన్సల్టేషన్‌లు, అలాగే ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు ఉచిత కార్డియాలజీ కన్సల్టేషన్‌లు అందుబాటులో ఉంచినట్టు మలక్‌పేట కేర్ హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ ఎడ్లా బుధవారం ప్రకటించించారు. గుండె, ఎముకల సమస్యలతో బాధపడుతున్న రోగులకు ముందస్తు వైద్య సలహాలు, నివారణ చికిత్స, రెండవ అభిప్రాయం వంటి సేవలు అందించడానికి ఈ కార్యక్రమం ప్రారంభమైందన్నారు. మలక్‌పేట కేర్ హాస్పిటల్స్‌లో కార్డియాలజీ, ఆర్థోపెడిక్స్ సీనియర్ నిపుణులు రోగులను ప్రత్యక్షంగా సంప్రదించి, వారికి సరైన సమాచారం, మార్గదర్శకత్వం ఇవ్వడం ద్వారా ఆరోగ్యంపై సరైన నిర్ణయాలు తీసుకోవడానికి సహాయం చేస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్, అపాయింట్‌మెంట్ కొరకు ఫోన్ : 040-6165 6565 నెంబర్ లో సంప్రదించాలని తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపక పోస్టుకు ధరఖాస్తుల ఆహ్వానం

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంగి రమేశ్



**మహేశ్వరం, సెప్టెంబర్ 03,(ప్రజా జ్యోతి)** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరం కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టు బోధనకై అతిథి అధ్యాపక పోస్టుల కొరకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంగి రమేశ్ తెలియచేశారు. పై సబ్జెక్టులో బోధన చేయుటకు పిజి లో 55 శాతం మార్కులు,ఎస్సి,ఎస్టీ లకు 50 శాతం మార్కులు కల్గి ఉండాలని పీహెచ్డీ ఎన్ఈటీ ఎస్ ఈ టీ, బోధనానుభవం కల్గిన అబ్యర్దులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని అర్హత గల అభ్యర్థులు ఈ నెల 4వ తేదీ సాయంత్రం 4 గంటలలోపు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరంలో కార్యాలయంలో తమ దరఖాస్తులు అందచేయాలని ఆయన అన్నారు. ఇతర వివరాలకు అకడమిక్ కోఆర్డినేటర్ ఎన్. శ్రీదేవి 9866829222 , ప్రిన్సిపాల్ డాక్టర్ సంగి రమేశ్ 9440447737 మెబైల్ నెంబర్ల ద్వారా సంప్రదించాలని ఆయన తెలిపారు.

## ఘనంగా గణనాథుడి నిమజ్జన కార్యక్రమం..





**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 3(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ : గాజులరామారం డివిజన్ పరిధిలోని దేవేందర్ నగర్ పోచమ్మ బస్తిలో ఏకదంతా యూత్ అసోసియేషన్ వారు నెలకొల్పిన గణనాథుడి నిమజ్జన కార్యక్రమం మంగళవారం అంగరంగ వైభవంగా సాగింది. గణనాథుడి నవరాత్రుల్లో భాగంగా గత ఏడు రోజుల పాటు విశేష పూజలు అందుకున్న గణనాథుడిని కూకట్ పల్లి ఐడిఎల్ చెరువులోని నిమజ్జనం చేశారు. నిమజ్జన కార్యక్రమం భాగంగా ఉత్సవ కమిటీ సభ్యులు లడ్డు వేలం పాటను నిర్వహించారు. ఈ లడ్డు వేలంలో మొదటి లడ్డును వేలం పాట నిర్వహించగా అదే బస్తికి చెందిన రాగుల శేఖర్ అనే వ్యక్తి 32 వేలకు లడ్డును కైవసం చేసుకోగా, రెండో లడ్డును గాజులరామారంకు చెందిన జెల్లా శివ అనే వ్యక్తి 18 వేల రూపాయలకు దక్షించుకున్నాడు. లడ్డు లక్కీ డ్రాలో మొదటి విజేతగా ద్వారకానగర్ చెందిన సాయి, రెండో విజేతగా సింహాద్రి, మూడో విజేతగా ఉపేందర్ లక్కీ డ్రా ద్వారా లడ్డూలను దక్కించుకున్నాను. ఈ కార్యక్రమంలో ఏకదంతా యూత్ అసోసియేషన్ సభ్యులు, పెద్దలు, బస్తివాసులు, పలు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు బిఆర్ఎస్ పార్టీ సిద్ధం

**- మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**- బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ బిజెపి నేతలు**



**చేవెళ్ల సెప్టెంబర్ 03(ప్రజా జ్యోతి):**రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని పార్టీ గెలుపు కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం చేవెళ్ల మండల పరిధిలోని ముడిమ్యాల గ్రామంలో డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, బిఆర్ఎస్ నాయకులు గోనె కరుణాకర్ రెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు వంగ శ్రీధర్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుడు శేరి రాజు ఆధ్వర్యంలోముడిమ్యాల బిజెపి నాయకులు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో వారి స్వగృహంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి సబితా ఇంద్రారెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఎన్నిక ఏదైనా బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మోసపూరితమైన హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. కాంగ్రెస్ పార్టీ కాలేశ్వరం పేరుతో మాజీ సీఎం కేసీఆర్ పై కుట్రలు పన్నుతున్నారని, కెసిఆర్ ను అరెస్టు చేసేందుకే సిబిఐ ఎంక్వరీ పేరుతో కాంగ్రెస్ నాటకాలు ఆడుతుందని మండిపడ్డారు. కాంగ్రెస్ నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని కాంగ్రెస్ మాటలు నమ్మేస్థితిలో ప్రజలు లేరని రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. పార్టీలో చేరిన వారు గ్రామ మాజీ సర్పంచ్ శేరీ స్వర్ణలత దర్శన్, శేరి శ్రీనివాస్, కావలి శ్రీశైలం ఊరడి వెంకటేష్ జూకంటి గోపమ్మ ఎంజాల రవి గౌండ్ల శ్రీను కావలి భీమయ్య ఏంజల శంకరయ్య పోరడి యాదయ్య కావాలి కృష్ణ బండ్ల కాడి శ్రీనివాస్ ఎర్రవల్లి ప్రవీణ్ మహేష్ జొన్నాడ సాయన్న ఏంజల సుధాకర్ ఎండి ఆఫీజ్ అనిల్ బ్యాగరీ ప్రవీణ్ ఎంజాల కుమార్ గుండాల వెంకటయ్య అంతారం నరసింహులు మూడో వార్డు ప్రజలు మహిళలు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఎండి ఆరిఫ్ మియా, గోనె మాధవరెడ్డి, గోనె మోహన్ రెడ్డి, మాధవ్ రెడ్డి, ఎండి అహ్మద్, బ్యాగరీ శివకుమార్, తేజ, గోనె రాఘవేందర్, సంకేపల్లి సతీష్, కృష్ణ, జూకంటి కృష్ణ, సూర్యాపేట మహేందర్, కావాలి రమేష్, కుమ్మరి శ్రీకాంత్ ఎర్రవల్లి జంగయ్య, ఊరడి సురేష్, కమ్మరి మహేష్, బ్యాగరీ నందు, యంజల బాలరాజ్, ఊరడి రాంప్రసాద్, గ్రామస్తులు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# ప్రజలందరూ సుఖసంతోషాలతో చల్లగా ఉండాలి

**ప్రశాంతంగా నిమర్జనం కార్యక్రమం నిర్వహించాలి**

**నిమర్జనం జరిగే వరకు అందరూ అప్రమత్తంగా ఉండాలి**

**బాలాపూర్ గణేశుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన హైదరాబాద్ కమీషనర్ సి వ్ ఆనంద్**

**హైడ్రా కమీషనర్ రంగనాథ్**

**మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి**

**రంగారెడ్డి డిస్ట్రిక్ట్ కలెక్టర్ నారాయణ రెడ్డి**

**హైదరాబాద్ డిస్ట్రిక్ట్ కలెక్టర్ హరి చందాన**









**మహేశ్వరం, సెప్టెంబర్ 03,(ప్రజా జ్యోతి)**ప్రజలందరూ సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని హైదరాబాద్ కమీషనర్ సి వ్ ఆనంద్,హైడ్రా కమీషనర్ రంగనాథ్, మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి,రంగారెడ్డి డిస్ట్రిక్ట్ కలెక్టర్ నారాయణ రెడ్డి,హైదరాబాద్ డిస్ట్రిక్ట్ కలెక్టర్ హరి చందాన అన్నారు.ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ గణనాథుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాథుడి అశీసులు అందుకున్న హైదరాబాద్ కమీషనర్ సి వ్ ఆనంద్ హైడ్రా కమీషనర్ రంగనాథ్ మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి, రంగారెడ్డి డిస్ట్రిక్ట్ కలెక్టర్ నారాయణ రెడ్డి,హైదరాబాద్ డిస్ట్రిక్ట్ కలెక్టర్ హరి చందాన భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శశిధర్ పూజ అనంతరం బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి ముఖ్య అతిధులను సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలాపూర్ గణేశుడు నిమర్జనం జరిగేంతవరకు అధికారుల పోలీసులు అప్రమత్తంగా ఉండాలని నిరంతరం ఎక్కడ ఎలాంటి సంఘటన జరగకుండా నిరంతరం నిఘా పెడుతూ ప్రజలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. బాలాపూర్ గణనాథునిడి దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, బాలాపూర్ ఉత్సవ సమితి కమిటీ సభ్యులు , పోలీసుల ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిధులు మంజూరు చేసి బీటీ రోడ్డు వేయాలి

**బీటీ రోడ్డుకై ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి మెమోరాండం**
**మోమోరాండం అందజేసిన సిపిఎం నాయకులు**
**రోడ్డు మంజూరు చేస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే**



**యాచారం, సెప్టెంబర్ 03 (ప్రజాజ్యోతి):** ధర్మన్నగూడా నుండి పెద్దతుండ్ల వరకు బీటీ రోడ్డు మంజూరు చేయాలని ఇంటి పై నుంచి ప్రమాదకరంగా నెలకొన్న విద్యుత్ వైర్లను తొలగించాలని కోరుతూ బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆ నాయకులు ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డిని కలిసి మెమోరాండం అందజేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అంజయ్య, తాజా మాజీ సర్పంచ్ భాషయ్య మాట్లాడారు. ధర్మన్నగూడా నుండి పెద్దతుండ్ల వరకు ఉన్న రోడ్డుకు అప్పటి సిపిఎం పార్టీ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మెటల్ వేశారని అన్నారు. రోడ్డు పూర్తిగా పాడైపోవడంతో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో బీటీ రోడ్డు మంజూరు కోసం మాజీ ఎమ్మెల్యే వద్దకుఎన్నో సార్లు తిరగడంతో రోడ్డు మంజూరు చేసామని చెప్పిన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. ప్రస్తుతం రోడ్డు పూర్తిగా పాడైపోవడంతో ప్రయాణికులు రాక పోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పై పెచ్చు అదనంగా 4కిలో మీటర్లు చిన్నతుండ్ల రోడ్డు నుంచి తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ప్రయాణికుల ఇబ్బందుల దృష్ట్యా వెంటనే బీటీ రోడ్డు వేయాలని కోరారు. గ్రామంలో పేద కుటుంబానికి చెందిన అనుమాండ్ల పద్మకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యిందని ఈ క్రమంలో ఇంటి నిర్మాణానికి 11 కెవి విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా ఉండడంతో ఇంటి నిర్మాణం ఆగిపోయిందని అన్నారు. విద్యుత్ వైర్లను తొలగింపజేసి ఇంటి నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని బీటీ రోడ్డు మంజూరు చేయడంతో పాటు విద్యుత్ తీగల్ని తొలగింప చేస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. వినతి అందజేసిన వారిలో పలువురు నాయకులు ఉన్నారు.

# ప్రాణహిత- చేవెళ్లకు మళ్లీ కాంగ్రెస్ తో జీవం

**- రంగారెడ్డి జిల్లాకు బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో అన్యాయం**
**- కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిని సిబిఐ తేల్చుతుంది**
**- కల్వకుంట్ల ఫ్యామిలీ డ్రామాను ప్రజలు పట్టించుకోరు**
**- మహేశ్వరం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి**

**మహేశ్వరం ,సెప్టెంబర్ 03,(ప్రజా జ్యోతి)** ప్రాణహిత చేవెళ్లతో రంగారెడ్డి జిల్లా సస్యశ్యామలంగా మారుతుందని నాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి తలపెట్టిన ప్రాజెక్టును మాజీ సీఎం కేసీఆర్ నిర్వీర్యం చేశారని కాంగ్రెస్ నేత మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి విమర్శించారు. దాన్ని పూర్తి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇవ్వటం ఈ జిల్లా ప్రజలకు శుభవార్త అన్నారు.కూలిపోయే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి రూ.లక్ష కోట్లు దోచుకున్న కల్వకుంట్ల ఫ్యామిలీపై సీబీఐ ఎంక్వైరీకి రాష్ట్రప్రభుత్వం అనుమతిస్తే బి ఆర్ ఎస్ శ్రేణులకు వెన్నులో వణుకు పుడుతుందని కేఎల్ఆర్ ఎద్దేవా చేశారు.రంగారెడ్డి జిల్లాకు తాగు, సాగునీటి కోసం పోరాటం చేయాల్సిన మాజీమంత్రి, చేవెళ్ల చెల్లెమ్మ ఈ జిల్లాకు అన్యాయం జరుగుతున్నా రాజకీయ ధర్నాలు చేస్తూ పబ్బం గడుపు తున్నారని లక్ష్మారెడ్డి ఆరోపించారు.నాడు రంగారెడ్డి జిల్లా సాగునీటి కోసం అల్లాడినప్పుడు సొంత నిధులతో తాండూరు, వికారాబాద్ ప్రాంతాల్లో బోర్లు వేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలినట్లే కల్వకుంట్ల ఫ్యామిలీ కుప్పకూ లిపోయిందన్నారు కిచ్చెన్న. చిత్తశుద్ధితో సీబీఐ ఎంక్వైరీని ఎదుర్కొవాలని కేఎల్ఆర్ సూచిం చారు.రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణమన్నారు. రాష్ట్ర బీజేపీ కేంద్ర మంత్రులు ఇకనైనా మేల్కోని రైతులకు మేలు చేయాలని కిచ్చెన్న కోరారు.



# ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల ఇబ్బందులు అధికారులకు పట్టదా

**- వైద్యులు లేని ఆసుపత్రి ఇబ్బందులు పడుతున్న ప్రజలు**
**- నాదర్గుల్ ప్రభుత్వ హెూమియో వైద్యశాల దుస్థితి**
**- వైద్యులను ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి**




**మహేశ్వరం సెప్టెంబర్ 03,(ప్రజా జ్యోతి)** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల ఇబ్బందులు అధికారులకు పట్టదా అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు.రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్ ప్రభుత్వ హెూమియో వైద్యశాల గత మూడు నెలలుగా వైద్యులే లేని శూన్యావస్థలో ఉందని ప్రతిరోజూ 80%-%100 మంది వరకు రోగులు ఈ ఆసుపత్రికి చేరుకుంటున్నా, వారికి చికిత్స అందించే హెూమియోపతి వైద్యులు అందుబాటులో లేకపోవడం దారుణమన్నారు.అదనంగా, మందులు ఇవ్వాల్సిన మెడిసినిస్ట్ సిబ్బంది కూడా తరచూ గైర్హాజరు అవ్వడం వల్ల, ప్రభుత్వ వైద్యసేవల కోసం ఆశపడి వచ్చే ప్రజలు తిరిగి నిరాశతో వెళ్ళిపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని.ప్రజలు ఆగ్రహంతో ప్రశ్నిస్తున్నారు. “డాక్టర్లు లేని ఆసుపత్రి ప్రజలకు ఏమి ఉపయోగం?ప్రజలకు ఆశ కలిగించి, తిరిగి నిరాశపరచడం ఎందుకు?”

డిమాండ్లు

ఖాళీగా ఉన్న వైద్యుల పదవులను తక్షణమే భర్తీ చేయాలి

మెడిసినిస్ట్ సిబ్బంది క్రమబద్ధంగా హాజరు అవ్వేలా చర్యలు తీసుకోవాలి.

ఆసుపత్రిని పూర్తిస్థాయిలో సిబ్బందితో నింపి, ప్రజలకు సరైన వైద్యసేవలు అందేలా చూడాలి.ఇంత దారుణమైన నిర్లక్ష్యం కొనసాగితే, ప్రజలు ఆందోళనకు దిగక తప్పదు.అధికారులు కళ్ళు తెరచి వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేశారు.





## కారు బోల్తా పడి బీజేవైఎం నేత మృతి





**చేవెళ్ల సెప్టెంబర్ 03(ప్రజా జ్యోతి):** కారు బోల్తా పడి వ్యక్తి మృతి చెందిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... చేవెళ్ల గ్రామానికి చెందిన గుడుపల్లి నితీష్ రెడ్డి వయసు 25 బిజెపి పార్టీలో చురుకైన కార్యకర్త. బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వినాయకుని మండపం వద్దని మంగళవారం రాత్రి 11 గంటల వరకు జరిగిన భజన కార్యక్రమంలో పాల్గొని ముగింపు వరకు అక్కడే ఉన్నారు. అనంతరం అర్ధరాత్రి సమయంలో పొలం వద్ద మోటారు ఆఫ్ చేయడానికి తన కారు (టి జీ0 7బి5999) పై వెళ్ళాడు. రాత్రి తిరిగి ఇంటికి రాలేదు. ఉదయం పొలాల వైపు వెళుతున్న రైతులు కాలువలో కారు బోల్తా పడి ఉండడం చూసి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు వాగులోకి దిగి కారులో క్షుణ్ణంగా పరిశీలించి నితీష్ రెడ్డిని బయటికి తీయగా తలకు బలమైన గాయం తగలడంతో నితీష్ రెడ్డి చనిపోయాడు. ఫిర్యాది గుడిపల్లి కావ్య భర్త గుడుపల్లి నితీష్ రెడ్డి రాత్రి పొలం దగ్గరికి వెళ్లేటప్పుడు వర్షం కారణంగా మట్టిరోడులో అతని నడిపిస్తున్న కారు అదుపుతప్పి ప్రమాదవశాత్తు పల్టీ కొట్టి కాలువలో పడి నితీష్ రెడ్డికి తలకు బలమైన గాయం కావడం వల్ల మరణించి ఉన్నాడని తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.మృతుడు నితీష్ రెడ్డి మృతదేహానికి చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం నివాళులర్పించారు.

## ఓపెన్ డిగ్రీకి దరఖాస్తుల ఆహ్వానం.

**- ఓపెన్ స్టడీ సెంటర్ కో - ఆర్డినేటర్ సూర్యనారాయణ**




**చేవెళ్ల సెప్టెంబర్ 03 (ప్రజా జ్యోతి ):** ఓపెన్ డిగ్రీలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ కో – ఆర్డినేటర్ సూర్య నారాయణ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గవర్నమెంట్ డిగ్రీ కళాశాల చేవెళ్ల అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో 2025 – 26 విద్యా సంవత్సరం కొరకు బిఏ , బీకాం, బీఎస్సీలో మొదటి సంవత్సరం ప్రవేశంకు, అదేవిధంగా ద్వితీయ, తృతీయ సంవత్సరం అడ్మిషన్లకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఇంటర్ పాసైన అభ్యర్థులు, సమాన అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## అసైన్డ్ భూములను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు

**- చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య**



**చేవెళ్ల సెప్టెంబర్ 03(ప్రజా జ్యోతి):** అసైన్డ్ భూములను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య అన్నారు. బుధవారం కమ్మెట రెవెన్యూ పరిధిలోని అసైన్డ్ భూమి సర్వే నెంబర్ 217 లో నుంచి ప్రైవేట్ భూమిలోకి వేసిన రహదారిని స్థానిక తహసిల్దార్ కృష్ణయ్య ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు జెసిబి తో మూసివేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కృష్ణయ్య మాట్లాడుతూ... చేవెళ్ల మండల పరిధిలో గవర్నమెంట్ భూములను అసైన్డ్ భూములను ఆక్రమించిన చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అసైన్మెంట్ పొందిన రైతులు భూములను అమ్మినచో విచారణ చేసి పి ఓ టి ఆక్ట్ ప్రకారం తిరిగి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి చంద్రమోహన్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## రామాంజనేయ భక్త భజన మండలి గణనాథుడిని దర్శించుకున్న ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి





**మహేశ్వరం, సెప్టెంబర్ 03,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోగల బాలాపూర్ లో ప్రముఖ ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ గణనాథుని, అల్మాస్గూడ గ్రామంలోని శ్రీ రామాంజనేయ భక్త భజన మండలి ఆధ్వర్యంలో కొలువుదీరిన గణనాథుడిని ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి దంపతులు దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి , బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కళ్లెం నిరంజన్ రెడ్డి,హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి, రామాంజనేయ భక్త భజన మండలి అధ్యక్షుడు రామిడి కృష్ణ రెడ్డి, పాల్గొని వారిని కమిటీ సభ్యులతో కలిసి సత్కరించడం జరిగింది.

## చీరతో ఇనుప రాడ్డుకు ఉరి వేసుకుని విద్యార్థిని ఆత్మహత్య



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 03 (ప్రజా జ్యోతి)** ఇనుప రాడ్డుకు చీరతో ఉరి వేసుకుని ఓ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ గిరీష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం వనస్థలిపురంలోని ఈశ్వరమ్మ కాంప్లెక్స్ లో నివాసం ఉండే బానోతు అచ్చమ్మ, మున్నయ్య దంపతుల రెండవ కూతురు బానోతు నందు(21) బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతోంది. ఈ క్రమంలో మంగళవారం వారి ఇంటిలోని పైకప్పుకు ఉన్న ఇనుప రార్డుకు చీరతో ఉరి వేసుకొని చనిపోయింది. ఈ క్రమంలో మృతురాలు నందు తల్లి బానోతు అచ్చమ్మ మాట్లాడుతూ తన కూతురుకు సూర్యాపేట జిల్లా చివేంల మండలం ముంన్ల నాయక్ తండాకు చెందిన ధరావత్ వినీత్ తో తన కూతురు ఓపెన్ డిగ్రీ పరీక్షలు రాసే సమయంలో పరిచయం చేసుకొని తరచుగా తన కూతురుకు ఫోన్లు చేస్తూ, మెసేజ్లు పంపిస్తూ అప్పుడప్పుడు ఫోన్ పే ద్వారా డబ్బులు పంపించాలంటూ బెదిరించేవాడని, డబ్బులు పంపించకపోతే తనతో చేసిన చాటింగులు బయట పెడతానని తన కూతురును భయభ్రాంతులకు గురి చేయడంతో అతని వేదింపులు తాళలేక తన కూతురు ఉరి వేసుకుని చనిపోయిందని బాధితురాలు వనస్థలిపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించి వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మహేష్ పర్యవేక్షణలో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై గిరీష్ కుమార్ తెలిపారు.

# యూరియా సరఫరాలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం

### - తెలంగాణ వ్యకాసం జిల్లా అధ్యక్షులు అంజయ్య



**యాచారం, సెప్టెంబర్ 03 (ప్రజాజ్యోతి):** రైతే దేశానికి వెన్నెముక అని, రైతే రాజనీ, రైతు లేనిదే రాజ్యం లేదని గొప్పలు చెబుతున్నా రైతులకు మాత్రం యూరియా సరిపడా సరఫరాగా చేయకపోవడంతో ప్రభుత్వాలు రైతుల్ని పూర్తిగా విస్మరిస్తున్నాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో యూరియా సరఫరా చేస్తున్న సహకార సంఘం వద్ద రైతులతో కలిసి ఆందోళన చేశారు. అంజయ్య మాట్లాడుతూ.. బిజెపి కేంద్ర ప్రభుత్వం రైతులకు యూరియా సరిపడ అందించడంలో పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. రైతులు పండించే పంటలకు సరిపడా యూరియా సరఫరా చేయకపోగా తిండి తిప్పలు లేకుండా రోజు సహకార సంఘం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచకపోవడం దుర్మార్గమన్నారు. అంతంత మాత్రమే సరఫరా అవుతున్న యూరియాతో యూరియా లభిస్తుందో లేదోనని ఉదయం 6 గంటల నుంచి రైతులు లైన్ లో చెప్పులు ఉంచి అధికారుల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ఓ వైపు కేంద్ర బిజెపి వైఫల్యం కారణంగా రైతులు అధికారులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు. ఇప్పటికైనా రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

### - మాజీ ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్



**బషీరాబాద్ సెప్టెంబర్03 ప్రజా జ్యోతి** గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరు పై ఉండాలని బషీరాబాద్ మండలం మాజీ ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ అన్నారు. బషీరాబాద్ మండల కేంద్రంలో రైల్వే స్టేషన్ వెనకాల హనుమాన్ మందిరంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో బుధవారం రోజు మాజీ ఎంపీసీ కరుణ అజయ్ ప్రసాద్ ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరు పై ఉండాలని రైతులకు పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని విగ్నేశ్వరుని కోరుకుంటున్నామని అన్నారు.అన్నదాన కార్యక్రమంలో పాల్గొని వచ్చిన భక్తులకు వండించిన మాజీఎంపీపీ దంపతులు కరుణ అజయ్ ప్రసాద్, ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అనూఫ్, నరేష్ రాథోడ్, గణపతి కమిటీని యువకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు. 2



# అంత్యక్రియలో పాల్గొన్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, అనిల్ రెడ్డి



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 03 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని ఉమ్మడి కొత్తపల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ మరియు భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకుడు శ్రీ కేతావత్ జాన్య నాయక్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రోజు మరణించడంతో విషయం తెలుసుకున్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అంతక్రియలో పాల్గొనడం జరిగింది. అలాగే తెలంగాణ రాష్ట్ర బి ఆర్ఎస్ పార్టీ పరిగి కొప్పుల అనిల్ రెడ్డి పాడే మోసి అంతక్రియలో పాల్గొని.వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతునికి ప్రార్తిస్తున్నాం,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది.అంత్యక్రియలలోమాజీ జెడ్పిటిసి రాందాస్ నాయక్, చౌడాపూర్ మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ చౌడాపూర్ మండల ప్రధాన కార్యదర్శి నరసింహ ,బిఆర్ఎస్ యువ నాయకుడు మేఘ్య నాయక్,పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ విక్కీ,ప్రవీణ్,కొత్తపల్లి ఆంజనేయులు,మాజీ ఎంపిటిసి నర్సింలు గౌడ్, అశ్విని నాయక్, చంద్రయ్య,దుబాయ్ శీను గ్రామస్తులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## కొత్తపల్లి గణేష్ మండపం దగ్గర అన్నదాన కార్యక్రమం

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 03 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ టెంపుల్ దగ్గర ఏర్పాటుచేసిన గణేష్ నవరాత్రిల ఉత్సవాల్లో భాగంగా పెంటల వెంకటేష్,ప్రసాద్,కేశవులు ఆధ్వర్యంలో గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి మండపం దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.గణనాధుని ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.



## విద్యార్థులకు షూ,టై,బెల్ట్ లను అందించిన రిటైర్డ్ డిఈఓ నారాయణరెడ్డి,





**ధారూర్ సెప్టెంబర్ 03 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని అంతారం ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు షూ,టై,బెల్ట్ లు 48 మంది విద్యార్థుల కు అందించరు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు సరైన విద్యతోపాటు పుస్తకాలు నోట్ బుక్స్ రెండు జతలు నాన్యమైన విద్య అందించడం జరుగుతుందని విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అందుకోవాలని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఎదగాలని విద్యార్థులను కోరారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రిటైర్డ్ డిఈఓ నారాయణరెడ్డిని సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ విజయలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్, ఉపాధ్యాయులు, సంతోష్ కుమార్,విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నందివాగు చెరువు వద్ద గణేష్ నిమర్జన ఏర్పాట్ల పరిశీలన

### - ఎంపీడీఓ విజయ లక్ష్మి



**మోమిన్ పేట్ సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి )**మో మిన్ పేట్ మండలం లో వినాయక నిమజ్జనానికి నంది వాగు చెరువు వద్ద గణేష్ నిమర్జన ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందని ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు.సూచించారు బుధవారం వినాయక నిమర్జనానికి ఏర్పాటు చేయడానికి ఎంపీడీఓ విజయలక్ష్మి డిప్యూటీ తహసీల్దార్ సురేష్ , సి ఐ వెంకట్ , ఎస్ ఐ అరవింద్ పంచాయతీ కార్యదర్శి స్వప్న తో కలిసి పరిశీలన చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వినాయక నిమర్జనం ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందరూ కలిసిమెలిసి జరుపుకోవాలని చూచించారు.

## గణపయ్య ప్రత్యేక పూజలో పాల్గొన్న సొసైటీ వైస్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి ఎస్ఐ



**బషీరాబాద్ సెప్టెంబర్.03 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం కోర్విచెడ్ గ్రామంలో గణనాథుని ప్రత్యేక పూజలో పాల్గొన్న సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ నుమన్ అలీ పాల్గొనడం జరిగింది,కమిటీ నిర్వాహకులు చంద్రశేఖర్ ఘనంగా వారికి శాలువా పూలమాలతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# యువత ఆధునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలి:

### యువత ఆదునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు.







**కొడంగల్ సెప్టెంబర్ 03 ప్రజా జ్యోతి న్యూస్ :** బుధవారం దుద్యాల మండలం హకీంపేట పరిసరాల్లో నూతనంగా నిర్మించే అధునాతన సాంకేతిక కేంద్రానికి మంత్రి కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి , తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించాలన్న సదుద్దేశంతో ఏటీసీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4000 కోట్ల రూపాయలతో ఏటీసీ, ఐటిఐ లను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ఒక మంచి నిర్ణయం తీసుకుందని ఆయన అన్నారు. 7 కోట్ల 20 లక్షల వ్యయంతో హాకీంపేటలో చేపట్టే ఆధునాతన సాంకేతిక కేంద్రం ద్వారా యువత భవిష్యత్తును మార్చే విధంగా ఉంటుందని ఆయన అన్నారు. భవన నిర్మాణమే కాకుండా అధునాతన యంత్రాల కొనుగోలు కోసం 36 కోట్ల రూపాయలను వెచ్చించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ యువతకు అందుబాటులో ఉండే విధంగా ఏటీసీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని మంత్రి అన్నారు. యువత సాంకేతిక రంగాల్లో తమ నైపుణ్యాన్ని పెంచుకుంటూ ఉపాధి పొందాలని మంత్రి పిలుపునిచ్చారు. యువత సాంఘిక రంగాన్ని మంది పుచ్చుకున్నట్లయితే ఉద్యోగాలు పొందడం చాలా సులభం అని మంత్రి అన్నారు. అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని యువతను ప్రోత్సహిస్తూ ఏటిసిల్లో చేరే విధంగా చూడాలని మంత్రి సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువత ప్రభుత్వం తీసుకొచ్చిన ఇటువంటి మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంచి తెలిపారు.భూమి పూజ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, ఇండస్ట్రీస్ జోనల్ మేనేజర్ కవిత, ఏటిసి ప్రిన్సిపల్ కన్వీనర్ నరేంద్రబాబు, ఏటీసీ ప్రిన్సిపల్ శ్యాంసుందర్ , తహసిల్దార్ కిషన్ లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# షాది ఖానాకు భూమి పూజ చేసిన ఎనుముల తిరుపతిరెడ్డి :



**కొడంగల్ సెప్టెంబర్ 03 ప్రజా జ్యోతి న్యూస్:**కోడంగల్ లోని షాదీ ఖానా ఏర్పాటుకు బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, మైనారిటీ లతో కలిసి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తిరుపతిరెడ్డి భూమి పూజ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీలకు షాదిఖానా ఏర్పాటుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు కోట్ల 50 లక్షల నిధులు కేటాయించి షాదీ ఖానా ఏర్పాటుకు కృషి చేస్తున్నారన్నారు, షాదీ ఖాన నిర్మాణం అందరికీ ఉపయోగపడే విధంగా నిర్మించాలని అవసరమైతే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి మరో 50 లక్షలు పెంచేందుకు కృషి చేస్తామన్నారు, గతంలో కోడంగల్ కు ఏమైనా కావాలంటే మంత్రుల దగ్గరికి కాగితాలు పట్టుకుని వెళ్ళలేదని ప్రస్తుతం కోడంగల్ నుండి ఎమ్మెల్యేగా గెలుపొందిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో కాగితం పైన రాసి పంపించిన మంజూరు చేసి పంపిస్తున్నాం న్నారు, 15 కోట్ల నిధులతో స్కిల్ డెవలప్మెంట్ ఏర్పాటు చేస్తున్నామ న్నారు, కొడంగల్ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీకి ప్రజలందరూ అండగా ఉండాలన్నారు, డబ్బాలు తొలగింపు విషయా న్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వ్యాపారుల సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు, దుకాణాల సముదాయాన్ని ప్రవేట్ భాగ్యస్వామ్యంతో లేదా ఆర్టీసీ భాగ్యస్వామ్యంతో నిర్మించిగాని టెండర్ల ద్వారానా ఏ విధంగా ఇవ్వాలో ఆలోచించి వ్యాపారులకు అందుబాటులోకి తెచ్చేం దుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముదప్ప దేశ్ముఖ్. గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి. కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందారం ప్రశాంత్ గుప్త, టీపీసీసీ ప్రతినిధి యూసుఫ్. యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి కృష్ణంరాజు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నయూం. ఆసిఫ్ ఖాన్. అశ్వక్. మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్. యువజన కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు కృష్ణంరాజు. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ విధానాలు పత్తి ఉత్పత్తిదారులకు వినాశకరం

### - తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్



**కొడంగల్ సెప్టెంబర్ 03 ప్రజా జ్యోతి న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ విధానాలు పత్తి ఉత్పత్తిదారుల జీవనోపాధికి వినాశకరంగా ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్ అన్నారు, కోడంగల్ లోని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ దీపక్ శ్యామ్సన్ కు మెమోరండం అందించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తిపై 11 శాతం దిగుమతి సుంకాన్ని రద్దు చేసే నోటిఫికేషన్ ను వెంటనే ఉపసంహరించుక ోవాలని, 50 శాతం వరకు దిగుమతి సుంకాన్ని తిరిగి విధించాలన్నారు, ఎం ఎస్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సు చేసిన ఖర్చు సూత్రాన్ని ఉపయోగించి సేకరణకు చట్టపరమైన హామీతో లెక్కించిన క్వింటాలుకు 10,075 జీతభత్యాల మద్దతు ధరణి ప్రకటించాలన్నారు, రైతులకు అనుకూలంగా పనిచేసేలా చూడటానికి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా యొక్క తక్షణ పునర్నిర్మాణం చేసి తక్షణ చెల్లింపుతో తగిన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు, రైతుల ఆత్మహత్యల వల్ల ప్రభావితమైన కుటుంబాలకు ప్రత్యేకమైన సహాయ ప్యాకేజీని ప్రారంభించడం 25 లక్షల రూపాయల పరిహారం, పిల్లలకు పూర్తి విద్య సహాయం, జీవనోపాధి మద్దతు చేయాలన్నారు, రైతుల పంటలు దెబ్బతినడంతో, కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ఇవ్వకపోవడంతో రైతులు ఆత్మహత్యల నివారణ కోసం పంట రుణాలు, వ్యవసాయ పరికరాలు, యంత్ర రుణాలు ఇవ్వాలన్నారు, రైతులపై ఉన్న అన్ని బకాయి రుణభారాలను పూర్తిగా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు, ఎన్ఆర్ఈజీ ఎస్ కు తగిన నిధులు అందించి వ్యవసాయ కార్మికుల ప్రయోజనాలన ు కాపాడాలన్నారు, ఉపాధిహామీ కూలీలకు 200 రోజుల పని 600 వేతనంగా చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బాబ్యానాయక్, శంకర్ నాయక్ , లోక్య నాయక్. మోహన్ నాయక్. జైపాల్. శివకుమార్. బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.